విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 24 మార్చి 2025

# అంతా మా ఇష్టం.... నాటేస్తాం... పీకేస్తాం...!



- భూ అక్రమదారులు, బ్రోకర్లు బరితెగింపు
- హద్దురాళ్ళు,నేమ్ బోర్డులు తొలగింపు
- పర్మిషన్లు ఉత్తుత్తవే
- అమాయకుల నెత్తిన కుచ్చు టోపీ
- అనంతప్రభ వరుస కథనంతో కదిలిన యంత్రాంగం
- అక్రమ లేవట్లపై అహుడా కన్నెర్ర

కూడేరు, మార్చి 23 (అనంత ప్రభ)
కూడేరు మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చినా అక్రమ లేవట్లపై అహుడా కన్నెర్ర చేసింది. అహూడా అధికారులు శనివారం రోజున క్షేత్ర స్థాయి పరిశీలన జరిపి నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటైన లేఔట్లను పరిశీలించారు. లే అవుట్ల లో నాటిన ప్లాట్ల సరిహద్దు రాళ్లనును, నేమ్ బోర్డులను తొలగించి అనుమతి లేని అక్రమ లేఅవుట్ల వ్యవహారాన్ని "అనంత ప్రభ " వరుస కథనాలతో వెలుగులోకి చేస్తున్న విషయం తెలిసిందే. సమస్య అహుడ దృష్టికి వెళ్లడంతో అహుడా చైర్మన్ టీసీ.వరుణ్ వైస్ చైర్మన్గా వ్యవహరిస్తున్న జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ అక్రమ లేఔట్లను తొలగించాలని సిబ్బందికి ఆదేశించారు. దాంతో క్రింది స్థాయి అహుడా అధికారులు కూడేరు మండల అధికారులతో కలిసి చర్యలు చేపట్టారు. కమ్మూరు రెవెన్యూ పొలంలోని సర్వే నంబర్ 500,504 , 561, 498 బ్రాహ్మణపల్లి పొలం సర్వేనెంబర్ 117 లోని అక్రమ లేవులను పరిశీలించి అందులో నాటిన సరిహద్దు రాళ్లను నేమ్ బోర్డను తొలగించారు. ఈ సర్వే నంబర్ల భూమి యజమానులకు వెంటనే నోటీస్లు జారీ చేయాలని ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు చేపట్టాలని బ్రాహ్మణపల్లి, కమ్మూరు పంచాయతీ కార్యదర్శి ఆదేశాలు ఇచ్చారు.

### శనివారం తొలగించారు, ఆదివారం ఏర్పాటు చేశారు


అక్రమ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఎంతటి బరితెగించిన చర్యలు చేపడుతున్నారో అనడానికి ఇది ఒక ప్రత్యేక ఉదాహరణ అక్రమ లేవోట్లలో అహుడా అధికారులు శనివారం రాళ్ల తొలగిస్తే.. మరసటి రోజు ఉదయాన్నే... అక్రమ లేఅవుట్ల లతో ఆరి తేరిన ఒక ముఠా తిరిగి రాళ్లు యధావిధిగా నాటిన తతంగం చూసి స్థానికులు నేవ్వరా పోతున్నారు. అనంతపురానికి చెందిన రియల్ బ్రోకర్ ఒకరు జనాన్ని వేసుకొని మంది మార్బలంతో ఆదివారం ఉదయాన్నే కమ్మూరు రెవెన్యూ పొలం సర్వేనెంబర్ 500-1, 555-2 లోకి చేరుకున్నారు. అంతా కలిసి తొలగించిన రాళ్ల స్థానంలో కొత్త రాళ్లను యధావిధిగా నాటారు.

### కొనుగోలుదారులు గొడవ చేస్తారని భయంతో

500-1 ,555-2 మొత్తం 10 ఎకరాలు విస్తీర్ణంలో అక్రమ లేవట్ల వేయడంలో చేయి తిరిగిన ఒక ముఠా లేఔట్ వేసింది. వీటిని విక్రయించే బాధ్యత కొంతమందికి అప్పగించారు. వీరు మాయ మాటలు చెప్పి ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు పేర్లు చెప్పుకుంటూ జనాలకు అనుమతులు లేని ఫ్లాట్లను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. చాలామంది నుంచి ప్లాట్లు విక్రయిస్తామని చెప్పి అడ్వాన్స్ తీసుకున్నట్లు సమాచారం, వాళ్లంతా తిరగబడి కొడతారని భయపడి ఆదివారం ఉదయాన్నే బ్రోకర్లు అంత వాటికి చేరుకుని తొలగించిన రాళ్లను నాటారు.

## సొసైటీ పాపారాయుడి తప్పుడు తీర్పులు...
## రాజకీయం, వ్యక్తిగత కక్ష సాధింపుతో అనధికారిక సభ్యులతో సొసైటీ భ్రష్టు..!

అనంతపురం, మార్చి 23 (అనంత ప్రభ)
సింగనమాల నియోజకవర్గం లొ జరుగుతున్న దుష్ట పరిణామం పైన పత్రిక ముకంగా తెలుపుతూ ఇంట్లో దొంగలు పడ్డారంటే, దొంగలలో కూడా సహాయ దొంగలుగా చిత్రీకరించే ఘనత మత్స్యశాఖ సింగనమల సొసైటీకే సొంతం అని చెప్పవచ్చు. వివరాలు ఇలా.. ప్రభుత్వాలు మత్స్యకారులను గుర్తించి వారికి ఉపాధి కల్పించాలి అంటే మొదటగా బెస్త సామాజిక వర్గానికి ఉపాధి కల్పిస్తూ, అలాగే మరికొన్ని సామాజిక వర్గాలకు అందులో చోటును కల్పిస్తుంది. కానీ ఇక్కడ ఆ శాఖ, సామాజిక న్యాయ ఉపాధి వేరే సామాజిక వర్గాలకు కూడా కల్పించి నిబంధనలకు తూట్లు పొడిచి, ఈ శాఖలో సంబంధిత సామాజిక వర్గాల వారు ఉపాధి పొందాలన్న తగిన నిబంధనలను అనుసరిస్తూ స్కిల్ టెస్ట్ లో భాగంగా ఐదు రకాల నైపుణ్యాలను అధిగమించసాగాలి. కానీ ఈ శాఖలో ప్రత్యేకంగా సింగనమల లో అంతా ఉల్టా పల్టాగా నడుస్తుందనే చెప్పవచ్చు , శాఖలో అవినీతికి తెర లేపుతూ వేరే సామాజిక వర్గ వారికి సభ్యత్వాలు కల్పించడం, స్కిల్ టెస్ట్ లో నైపుణ్యం కనపరచని వారికి సభ్యత్వం, మరియు అనధికారిక సభ్యులను చెరువులో దింపుతూ దోపిడి, ముఖ్యంగా అధికారిక 115 మంది సభ్యులలో కూడా రికార్డుల ఆధారంగా స్థానికేతరులుగా లేని వారిని సైతం ఇందులో చోటు కల్పించారు. ఒకటా, రెండా చెప్పుకుంటూ పోతే మరెన్నో నిబంధనలకు తూట్లు పొడిచారు. మరి ఈ నిబంధనలను సరి చేసే వారెవరు అని అంటే, వారు కూడా అవినీతిలో భాగస్తులేనని విశ్వసనీయ సమాచారం నెలకొంది. ప్రస్తుతం ఈ సింగనమల చెర-ువులో సొసైటీ వైసీపీ ప్రభుత్వ హయాంలో వైసీపీ నాయకుల నేతృత్వంలోనే, వారి




నాయకులనే నియమించారు. వాటితో, వారితో ఇప్పుడు ఏం జరిగింది అంటే రాజకీయ వివక్షత చూపుతున్నారని చెప్పాలా.. రాచరికాన్ని అనుసరిస్తూ దొర బాంచత్ అని అడగాలా, లేక జరుగుతున్న అవినీతి కాకుండా సభ్యత్వం కోరుకున్న వారు ఏమైనా ఆమ్యాన్యాలు ముట్టజెప్పాలా అన్న మతలబుతో. ఓ పాత బెస్త సామాజిక వర్గ సభ్యుడిని చేర్చుకోవడంలోనే ఇదంతా జరిగిందని చెప్పవచ్చు. వీటిపై తూతూ మంత్రంగా స్పందించిన జిల్లా అధికారి నోటీసుకు, సింగనమల చెరువు సొసైటీ నాయకుడు పాపారాయుడు అధ్యక్షతన అత్యవసర సమావేశంలో పాత సభ్యుని సభ్యత్వాన్ని అంగీకరించడం, చెరువులో జరుగుతున్న అవినీతి, లోపాలు ఇవన్నీ బహిర్గతమైతాయని, ప్రెసిడెంట్ ఇతర సంఘ నిర్వాహక సభ్యులు, పాత సభ్యుడిపై కక్ష సాధింపుతో, వ్యక్తిగతంగానే భావించడం గమనార్హం. వీటిపై సదరు పాత సభ్యుడు ( బాధితుడికి ) జిల్లా కలెక్టర్, శాఖ జిల్లా యంత్రాంగం న్యాయం చేస్తుందని బాధితుడు సందేహం వ్యక్తం చేస్తున్నాడు.

## అకాల వర్షానికి దెబ్బతిన్న అరటితోటలను పరిశీలించిన మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

తాడిమర్రి, మార్చి 23 (అనంత ప్రభ)
అకాల వర్షం మరియు భారీ గాలుల కారణంగా పంట నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. ధర్మవరం నియోజకవర్గ పరిధిలోని తాడిమర్రి మండలం దాడితోట, నాయనపల్లి, తురకవారి పల్లి గ్రామాల్లో అకాల వర్షం కారణంగా రైతుల అరటి తోటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు తక్షణమే స్పందించి, రైతులకు న్యాయం చేయాలని నష్టాన్ని అంచనా వేసి తగిన పరిహారం అందించాల్సిందిగా అధికారులను ఆదేశించారు. సంబంధిత మంత్రుల తో మాట్లాడి రైతులకు కలిగిన నష్టాన్ని అంచనా వేయడానికి మంత్రి గారు వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ చేతన్ గారితో మాట్లాడారు. సమీక్షలో క్షేత్రస్థాయిలో అంచనా వేయాలని, తక్షణమే సహాయం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. మంత్రి ఆదేశాల మేరకు మంత్రి గారి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు గారు, బీజేపీ మండల అధ్యక్షుడు దేవర రాము గారు, మండల ప్రధాన కార్యదర్శి అరివేటి ఆనంద్,చంద్ర మోహన్,కొంక నాగార్జున బీజేపీ నాయకులు మరియు టీడీపీ మండల అధ్యక్షుడు కూచి రాము గారు,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణం గారు,టీడీపీ నాయకులు. ఎమ్మార్వో భాస్కర్ రెడ్డి గారు,ఏఓ రమాదేవి గారు మరియు అధికారులు ఆదివారం



ఉదయం గ్రామాలకు వెళ్లి రైతులతో కలిసి పంట నష్టాన్ని పరిశీలించారు. మంత్రి గారితో రైతులను నేరుగా మాట్లాడించి వారికి ధైర్యం చెప్పి భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం తక్షణమే అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భరోసాగా హరీష్ బాబు గారు మాట్లాడుతూ రైతుల కష్టం వృథా కాదు అని మంత్రి గారు హామీ ఇచ్చారని ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని పంట నష్టానికి తగిన పరిహారం అందేలా అన్ని ప్రయత్నాలు చేస్తాం అని రైతులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం
## కేకు కట్ చేసి సంబరాలు జరుపుకున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శింగనమల, మార్చి 23 (అనంత ప్రభ)
మందకృష్ణ మాదిగ ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా నేడు రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ తీర్మానం ఆమోదముద్ర వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ధన్యవాదాలు తెలిపిన ఎం ఆర్ పి స్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర.ఎం ఇ ఎఫ్ తాలూకా అధ్యక్షుడు కరెంటు నల్లప్ప. ప్రధాన కార్యదర్శిఎం మురళి. కోశాధికారి డాక్టర్ రాము. ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి చిన్న జలాలపురం ఓబులేసు ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు ఏ బి సి డి వర్గీకరణ చంద్రబాబు నాయుడు కృషివల్లే. ఈరోజు కూడా ఆయన చేతుల మీదుగా ఆమోదముద్ర వేయడం చాలా సంతోషంగా ఉందని వర్షం వ్యక్తం చేశారు. ఈ వర్గీకరణ వల్ల అన్ని ఉప కులాలకు సమానంగా న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పీజీ నల్లప్ప. మండల అధ్యక్షుడు సురేష్. సాయి. ఆదేశ్. అనిల్. పనింద్ర. ప్రభు. దయాకర్. తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర రెడ్డి

అనంతపురం, మార్చి 23 (అనంత ప్రభ)
రాష్ట్రప్రభుత్వం వెనుకబడిన ప్రాంతాన్ని ప్రాజెక్టులు, హంద్రీనీవా లాంటి రిజర్వాయర్ల ద్వారా నిధులు జనాలను కేటాయించి అభివృద్ధికి నోచుకోకుండా ప్రజలను భయాందోళనకు గురిచేస్తుందిని జిల్లా రైతాంగ దృష్ట్యా హంద్రీనీవా కాలువ మరింత వెడల్పు చేయాలని జిల్లా ప్రజల కోరుకుంటే కూటమి ప్రభుత్వం భూగర్భ జలాలకే సమాధి కట్టే విధంగా వ్యవహరిస్తుందని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ కృష్ణ వాటర్ ట్రిపునల్స్ వివాదం వీటన్నిటికీ సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చాలా హేళనగా వ్యవహరిస్తుందిని
విభజన చట్టం కింద సాధించుకున్న (హక్కులను) మిగులు జలాలను తీసుకువచ్చి అభివృద్ధి నోచుకోకుండా ప్రాజెక్టులు గానీ నిర్మాణంలో ఉ





న్న ప్రాజెక్టులను గాని నష్టం కలిగే రీతిలో ప్రభుత్వం వ్యవహరించడం చాలా బాధాకరమని రైతు ప్రయోజనాలను పట్టించుకునే పరిస్థితిలో లేదని మిగులు జనాల కోసం వెనుకబడిన రాయలసీమ ప్రాంతంలో రైతుల ఆందోళన మొదలైందిని మాజీ ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి ఉరవకొండ ఇన్చార్జ్ వై విశ్వేశ్వర రెడ్డి ఈ సమావేశంలో వివరించారు.

AP 4PG 24 03 2025 MONDAY qxp_Layout 1 23-03-2025 10:15 PM Page 2



## క్రికెట్ టోర్నమెంట్ పాంప్లేట్ ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం..



పామిడి, మార్చి 23 (అనంత ప్రభ)
గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం మరియు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ వచ్చే నెల 5వ తారీఖున పామిడి పట్టణం నందు జరగబోయే గుమ్మనూరు వారి సమ్మర్ కూల్ క్రికెట్ టోర్నమెంట్ పాంప్లెట్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వాహకులు గోల్డెన్ కేఫ్ ప్రోప్రైటర్ ఎర్రిస్వామి మరియు వెంకట్ మాట్లాడుతూ పట్టణం లోనే ఇప్పటివరకు జరగని విదంగా 50,000 వేలు మొదటి బహుమతి మరియు 30,000 వేలు రెండవ బహుమతి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు గుమ్మనూరు ఈశ్వర్ మీద అభిమానం తో టీడీపీ నాయకుల సహాయ సహకారాలతో ఈ టోర్నమెంట్ ను నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.. ఈ కార్యక్రమం లో పామిడి పట్టణ, మండలం కూటమి నాయకులు పాల్గొన్నారు...

## తరిమెలలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ స్థూపాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా నాయకులు



శింగనమల, మార్చి 23 (అనంత ప్రభ)
శింగనమల మండలం తరిమెల గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ స్తూపాన్ని రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు కిష్ట, ఐ ఎఫ్ టు యు జిల్లా అధ్యక్షులు ఏసురత్నం అరుణోదయ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్ర, జిల్లా నాయకులు తరిమెల రామాంజనేయులు, ఆధ్వర్యంలో స్థూపాన్ని ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ! తరిమెలలో అతిరథ మహారథుడు పేదల పాలిట పెన్నిధి, భూదాన కర్త తరిమెల నాగిరెడ్డి స్వగ్రామం అని ఈ గ్రామంలో తరిమెళ్ళ నాగిరెడ్డి ఆశయాలను కొనసాగించే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీని స్థాపించడం ఆనందంగా ఉందన్నారు, అరుణోదయ కళాకారుల ఆధ్వర్యంలో కమ్యూనిస్ట్ పాటలు పాడుతూ స్థూపాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో నాయకులు శీన, స్వరనాగప్ప, మారుతి, హరి, నాగరాజు, మునిరెడ్డి, ఆదెప్ప, దైవత్వం,లక్ష్మిరెడ్డి, ఓబులేసు, నారప్ప తదితరులు పాల్గొన్నారు

## చట్ట వ్యతిరేక కార్యకలపాలపై డ్రోన్ కెమరాతో ప్రత్యేక నిఘా



పెనుకొండ, మార్చి 23 (అనంత ప్రభ)
జిల్లావ్యాప్తంగా పట్టణ పరిసరాలు, ఫారెస్ట్ ప్రాంతాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడి వారిపై డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి వి.రత్న ఐపీఎస్ గారు తెలిపారు. అన్ని సబ్ డివిజన్లో వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. అందులో భాగంగా ఈరోజు, పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో ఆదివారం డ్రోన్ కెమెరాతో పెనుగొండ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో డ్రోన్ కెమెరాతో పరిసరాలను జల్లెడ పట్టారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారు పట్టుబడినట్లైతే చట్ట ప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతుందని డిఎస్పీ గారు తెలిపారు సముదాయాలు, జాతీయ రహదారి ఇరువైపులా పరిసర ప్రదేశాలలో పాడుపడిపోయిన బంగ్లాలు, తోటలు , కొండలు పై డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఆయా ప్రాంతాల్లో బహిరంగ మద్యం సేవించడం,గంజాయి వినియోగం,పేకాట వంటి చట్ట వ్యతిరేక,అసాంఘిక కార్యకలాపాలు నిర్వహణ,ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ ఇతర నేరాలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. బహిరంగంగా మద్యం సేవించడం , గంజాయి వినియోగించిన వారిపై డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టీ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్టు వేయడం జరుగుతుంది. జిల్లావ్యాప్తంగా ఆదివారం డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక తనిఖీలు చేపట్టారు.

## పేకాడుతున్న స్థావరంపై దాడులు

హిందుపురము, మార్చి 23 (అనంత ప్రభ)
పత్రిక మిత్రులకు నమస్కారం నిన్నటి దినం అర్ధరాత్రి సుమారు 12:30 టైంలో కొట్టిపి మరియు కెంచినపల్లి మధ్యలో హంద్రీనీవా కెనాల్ పక్కన కొంతమంది పేకాడుతున్నారని సమాచారం రాగ వెంటనే సిబ్బందితోపాటు పేకాడుతున్న స్థావరంపై దాడులు జరిపి సుమారు 30 వేల రూపాయలు మరియు మోటార్ సైకిల్ ఎనిమిది మంది అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది వీరిలో కోటిపిగ్రామానికి చెందిన రాము అలియాస్ బజ్జి జూదం నిర్వహిస్తాడని విచారణలో తెలిసింది. హిందూపూర్ పరిధిలో జూదం ఆడిన లేక జూదం నిర్వహించిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవడమే కాక ఓపెన్ కౌన్సిలింగ్ చేయడం జరుగుతుంది అంతేకాక జూదం నిర్వహించేవారు గాని జూదం ఆడేవారు కానీ రెండోసారి దొరికినట్లైతే వారి పైన పిడి యాక్ట్ పెట్టి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది, ప్రజలకు మా విన్నపం ఎక్కడైనా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం ఇస్తే వారి యొక్క పేర్లను గోప్యంగా ఉంచుతూ వారికి తగిన ప్రోత్సాహకాలు ఇవ్వడం జరుగుతుంది.

## శ్రీ సంగమేశ్వర స్వామి ఉత్తర రాజ గోపురానికి భూమి పూజ



కూడేరు, మార్చి 23 (అనంత ప్రభ)
కూడేరు మండలం కేంద్రంలోని వెలసినటువంటి శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం ఉత్తర రాజగోపురానికి ఆదివారం రోజు భూమి పూజ చేశారు. దక్షిణం ఉత్తరం రాజగోపురాల నిర్మాణం జరుగుతున్నట్లు బళ్లారి బసవన్న గౌడ్ విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం దేవస్థానం వద్ద పనులు జరుగుతున్న విధానాన్ని ఆయన పరిశీలించారు. ఆదివారం సహాయక స్థపతి సుబ్రహ్మణ్యం, సహాయక ఇంజనీర్ బి.హరిత ఉత్తర రాజగోపురం నిర్మాణం పనుల కోసం మార్కింగ్ వేశారు. మరో నాలుగు మాసాలలో ఉత్తరం దక్షిణం రాజగోపురాల నిర్మాణపు పనులు పూర్తి చేస్తామని సొంత డబ్బులతో రాజగోపురాల నిర్మాణం చేపడుతున్నట్లు బళ్లారి బసవనగౌడు తెలిపారు. ఈ రెండు రాజగోపురాల నిర్మాణమునకు తనసొంత పొలం బళ్లారి పట్టణంలో ఉండగా ఆ భూమిని విక్రయించి శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానం వద్ద తూర్పు, పడమర ఇప్పటికే రాజగోపురాలు ఉండగా ప్రస్తుతం ఉత్తరం, దక్షిణం రాజ గోపురాలు నిర్మిస్తున్నట్లు ఆయన విలేకరులకు వివరించారు. పూర్వపు పెద్దల కాలం నుండి శ్రీ సంగమేశ్వరస్వామి దేవ-స్థానం వద్ద పూజారులుగా తమ కుటుంబ సభ్యులే ఉంటూ వస్తున్నారని, స్వామివార్ల మహిమలు తమ కుటుంబానికి తెలుసని అందుకే తన పొలాన్ని విక్రయించి ఆ డబ్బులతో రాజగోపురాల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. శ్రీ సంగమేశ-్వర స్వామి దీవెనలు ప్రజల పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## అనంతపురంలో డీజీపీ మరియు బిబిఎస్ ప్రధాన కార్యాలయం ప్రారంభం..




అనంతపురం, మార్చి 23 (అనంత ప్రభ)
అనంతపురం నగరంలో ఆదివారం రోజున డీజీపీ మరియు బి బి ఎస్ ప్రధాన కార్యాలయం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా శంకర్ హాజరై డీజీపీ మరియు బిబిఎస్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ భీమసేన రాష్ట్ర అధ్యక్షుడు పామిడి సాకే ఓబులేసు మాట్లాడుతూ అనంతపురం జిల్లా నందు దళిత గిరిజన ప్రజా సంఘం మరియు భారతీయ భీమసేన సంఘాలు కలసి కూటమి ఏర్పడి ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందని తెలపడం జరిగింది. అదేవిధంగా ప్రజల సమస్యలపై పోరాటాలు, ఉద్యమాలు చేయడానికి డిజిపి మరియు బిబిఎస్ ప్రధాన కార్యాలయాన్ని ప్రారంభించడానికి ముఖ్య ఉద్దేశమని, ప్రజలు కార్యాలయానికి వచ్చి తమ సమస్యలను తెలియజేస్తే ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సాకే ఓబులేష్, పి హెచ్ పి ఎస్ వ్యవస్థాపకులు మన్నేపాకుల మాధవ, పూసల సంఘం జిల్లా అధ్యక్షులు హనుమంతు, ఎస్సీ ఎస్టీ మెంట్రీ కమిటీ నెంబర్ డాక్టర్ తిరుపాలు, జై భీమ్ రావు భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై నాగరాజు, వెంకటేశ్వర్లు,బహుజన జెఎసి నరేష్,మున్సిపల్ హెల్పర్ అజయ్ బాబు, బి బి ఎస్ రాయలసీమ ఇంచార్జ్ రవి నారాయణ, బి బి ఎస్ రమేష్ రమంజి తదితరులు పాల్గొన్నారు.

## నీలూరు రోడ్డుకు మరమ్మత్తు పనులు చేపించిన యువనేత గుమ్మనూరు ఈశ్వర్..



పామిడి, మార్చి 23 (అనంత ప్రభ)
గుంతకల్లు నియోజకవర్గం పామిడి మండలం నీలూరు గ్రామానికి వెళ్లే రోడ్డు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రోడ్డు పక్కన అంతా కోసుకుని పోయి ఇబ్బంది కరంగా ఉందని నీలూరు గ్రామస్థులు గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి మరియు గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ కి విన్నవించగా స్పందించిన గుమ్మనూరు ఈశ్వర్ సూచనల మేరకు నీలూరు గ్రామం టీడీపీ యువనాయకులు రోడ్డు కు ఇరువైపులా మట్టిని ట్రాక్టర్ల సహాయం తో తోలి రోడ్డుకు తాత్కాలికంగా మరమ్మత్తు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నీలూరు రోడ్డులో ఒక వాహనం వెళ్ళేటప్పుడు మరొక వాహనం ఎదురు వస్తే వాహనాలు రాకపోకలు ఇబ్బంది గా ఉండేదని ఇప్పుడు రోడ్డుకు మట్టి తోలడం తో సమస్య పరిష్కారం అయిందని నీలూరు గ్రామస్తులు గుమ్మనూరు ఈశ్వర్ కి మరియు నీలూరు టీడీపీ యువనాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో బూత్ కన్వీనర్ రామాంజనేయులు, స్టోర్ డీలర్ రంజిత్ కుమార్, టిడిపి యువ నాయకులు రాజు కుల్లాయప్ప, గంగవర్ధన, జెసిబి శేఖర్ యాదవ్,ప్రసాద్, గణేష్ యాదవ్, అబ్దుల్ బాషా, సురేంద్ర, సుందర రాజు తదితర టిడిపి నాయకులు పాల్గొనడం జరిగినది...

## నేరం రుజువైతే చార్జ్ షీట్ లేకుంటే ఫైనల్ రిపోర్ట్



ఉరవకొండ, మార్చి 23 (అనంత ప్రభ)
ఒక కేసులో నేరం నిరూపణ అయితే పోలీసులు చార్జ్ షీట్ వేస్తారు. అట్లు కాని పక్షంలో కోర్టుకు ఫైనల్ రిపోర్ట్ సమర్పిస్తారు. ఒక కేసును దర్యాప్తు జరిపి దాని గురించి అన్ని విధములైన చర్యలు తీసుకుని మరి ఎలాంటి సమాచారం పరిష్కారం రాబట్టడానికి వీలు కాదని తృప్తికరమైన కారణములు లభిస్తే దానిని అన్ డిటెక్టబుల్ క్రైమ్ గా పరిగణించి దాని గురించిఫైనల్ రిపోర్టులో సంబంధిత కోర్టు వారికి పంపించాలి.

సాధారణంగా పోలీసులు వాస్తవిక తప్పు, చట్టపరమైన తప్పు, పౌరస్వభావం, అబద్ధం, నేరం కానీ కేసుగా నిర్ధారణకు వచ్చి విచారణ ముగింపు నివేదికను కోర్టు వారికి సమర్పిస్తారు. ఒకవేళ అభియోగాలు నిరూపణ అయితే చార్జ్ షీట్ అనగా అభియోగాల నమోదు పత్రాన్ని సమర్పిస్తారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ ఫిర్యాదుదారునికి జారీ చేసిన ఫిర్యాదుదారుని నోటీసు కాపీ కూడా ఫైనల్ రిపోర్టుకు జత చేసి పంపించవలెను.

మిస్టేక్ ఆఫ్ ఫాక్ట్, మిస్టేక్ ఆఫ్ లా, సివిల్ నేచర్, నాన్ కాగ్నిజబుల్, ఫాల్స్ ఈ విధంగా కేసుల స్వభావాన్ని పరిగణించినప్పుడు దర్యాప్తు జరపటంలో జాప్యం లేకుండా తొందరగా కోర్టు వారికి, ఫిర్యాదుదారునికి జారీ చేసిన నోటీసు కాపీని జతపరిచి ఫైనల్ రిపోర్టును ఇన్స్పెక్టర్ ద్వారా సంబంధిత కోర్టు వారికి ఆలస్యం లేకుండా పంపాలి.

ఫైనల్ రిపోర్టు లోని విషయాలు మెజిస్ట్రేట్ అంగీకరిస్తే కేసు పరిష్కరించిన విషయం గురించి, రెఫర్ నోటీసు యొక్క నంబర్ గుర్తించి ప్రొసీడింగ్స్ జారీ చేస్తారు. దీనిని ఫైనల్ రిపోర్టు ఆఫీసు కాపీలో నమోదు పర్చాలి.
ఎఫ్ ఐ ఆర్ ఇండెక్స్ నందు, సంబంధిత కేసు ఫైలు డాకెట్ పైన నమోదు పరచాలి. ప్రొసీడింగ్స్ ముట్టిన వెంటనే ఆ విషయం గురించి కేసు డైరీలో వ్రాసి సీఐ కి పంపించాలి.
ఫిర్యాదుదారునికి నోటీసు : ఒక కేసును రెఫర్ చేసినప్పుడు సదరు విషయాన్ని తెలుపుతూ నోటీసు ఫార్మ్ 70లో వివరించి ఫిర్యాదుదారునికి అమలు పరచాలి. ఈ నోటీసు యొక్క అమలు జరిపిన కాపీని ఫైనల్ రిపోర్టులో కలిపి కోర్టు వారికి పంపించాలి. ఈ నోటీసుకు ప్రాసెస్ రిజిస్టర్ లో సీరియల్ నంబర్ కేటాయించాలి.

## భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ యాక్ట్ అమలు చేయాలి



ఉరవకొండ, మార్చి 23 (అనంత ప్రభ)
భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిస్ యాక్ట్ ను తక్షణమే అమలు పరచాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.
బెలుగుప్ప:స్వాతంత్ర సమరయోధులు, విప్లవ యువకిశోరులు భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతిని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో బెలుగుప్ప మండలంలోని శ్రీనివాస విద్యానికేతన్ స్కూల్ నందు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థి, యువజన సమస్యల పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు కొనసాగిస్తామన్నారు, అతి చిన్న వయసులో వారు దేశ సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన రియల్ హీరోలని కొనియాడారు, నాడు స్వేచ్ఛ స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, లౌకికవాద పరిరక్షణ కొరకు అనేకమంది ప్రాణ త్యాగాలు చేసిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లని గుర్తు చేసుకున్నారు, నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం వారి రాజకీయ స్వలాభం కోసం కులాలకు,మతాలకు మధ్య చిచ్చు పెడుతూ పబ్బం గడుపుతున్నారని అన్నారు, యువత భవిష్యత్ తరాల కోసం నాడు స్వాతంత్రోద్యమంలో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయులు చరిత్ర కలిగిన దేశం మనదని అలాంటిది నేడు మన దేశంలోని ప్రభుత్వ సంస్థలను సైతం ప్రైవేట్ పరం చేస్తూ యువత యొక్క శ్రమను కార్పొరేట్ రంగాలకు ఊడిగం చేసేటువంటి కుట్రను బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పన్నుతోందని అన్నారు, దేశానికి వెన్నెముక లాంటి రైతులను సైతం ఆందోళన బాట పట్టే విధంగా చేసిన ఘన చరిత్ర బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికే దక్కుతుందన్నారు, బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టడానికి భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ యొక్క పోరాట స్ఫూర్తితో విద్యార్థులను, యువకులను చైతన్య పరిచి నిరంకుశ వైఖరితో నడుస్తున్న బిజెపి నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు కొనసాగిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భగత్ సింగ్ జయంతి వర్ధంతిలను అధికారికంగా జరపాలని అదేవిధంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారంటీ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాగర్, కిరణ్, చిరంజీవి, అశోక్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## తెదేపా సీనియర్ నాయకులు నీళ్లపాల నాగన్నను పరామర్శించిన ఎమ్మెల్యే పరిటాల సునీత



ఆత్మకూరు, మార్చి 23 (అనంత ప్రభ)
ఆత్మకూరు మండలం, స్థానిక మండల పరిధిలోని సనప గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కురుబ నీల్లపాల నాగన్న ఇటీవల అనారోగ్య పరిస్థితుల వల్ల బెంగళూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదివారం రోజున ఆసుపత్రికి చేరుకుని నీలపాల నాగన్న ను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారు. నీళ్లపాల నాగన్న చికిత్స పొందుతూ మరణించడం చాలా బాధాకరం. నాగన్న ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి కోరుకుంటూ, వారి కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## దేశం కోసం ప్రాణత్యాగం చేసినటువంటి అమరవీరులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘన నివాళి



శింగనమల, మార్చి 23 (అనంత ప్రభ)
అనంతపురం జిల్లా సింగనమల నియోజకవర్గం లో సింగనమల మండలంలో రాచేపల్లి గ్రామంలో దేశం కోసం ప్రాణత్యాగం చేసినటువంటి అమరవీరులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘన నివాళి సూర్య ప్రకాష్
అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడ లాడించి దేశానికి స్వేచ్ఛ వాయువులు అందించి అతి చిన్న వయసులోనే ప్రాణాలర్పించిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా తరిమల ప్రభుత్వ వసతిగృహం నందు చిత్రపటానికి పూలమాలలు వేసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది.

## భగత్ సింగ్ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తాం.....



ఉరవకొండ, మార్చి 23 (అనంత ప్రభ)
వజ్రకరూరు మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆదివారం భగత్ సింగ్ 94 వ వర్ధంతి సిపిఎం మండల కార్యదర్శి విరుపాక్షి ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎం పి మల్లికార్జున హాజరై వారు మాట్లాడుతూ.... భగత్ సింగ్ ఆ పేరు వింటేనే రోమాలు నిక్కబొడుచుకుంటాయి.
ఆ పేరులోనే ప్రవహించే ఒక నూతన ఉత్తేజ ఉంది. వారి త్యాగం కోట్ల మందికి భావితరాలకు స్ఫూర్తిని ఇస్తుంది. బ్రిటిష్ వలస బంధనాల నుంచి విముక్తి పోరాటానికి పునాది వేసిన నాయకుడు. అప్పటివరకు సాగిన స్వతంత్ర పోరాటానికి తను ఒక కొత్త రూపాన్ని ఇవ్వడమే కాకుండా నిరాశలో, నిశ్రుహ లో ఉన్న నాటి యువతకు ఒక నూతన ఉత్తేజాన్ని, ఉత్సాహాన్ని కలిగించాడన్నారు.
ఆ వీరుల త్యాగాల పునాది మీదే భారతదేశ విప్లవోద్యమం నిర్మాణం జరిగింది. ఎంతోమంది యువతీ యువకులకు వారి త్యాగం స్ఫూర్తినిస్తోందన్నారు
ఈ కార్యక్రమంలో హమాలీ నాయకులు చంద్రశేఖర్, మండల కమిటీ సభ్యులు చాబాల సుధాకర్, పెద్దన్న, ఐకెపి సుధాకర్, హమాలి సుధాకర్, తలారి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## విస్తృతంగా కార్డెన్ /సెర్చ్ తనిఖీలు ..



పెనుకొండ, మార్చి 23 (అనంత ప్రభ)
పెనుగొండ డీఎస్పీ వెంకటేశ్వర్లు గారి పర్యవేక్షణలో , పెనుగొండ రూరల్ పరిధిలోని మునిమడుగు గ్రామంలో పెనుగొండ సీఐ రాఘవన్ సర్కిల్ పరిధిలోని ఎస్ఐలు సిబ్బంది కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. అనుమానిత వ్యక్తుల ఇళ్లతోపాటు ఇళ్లను రౌడీ షీటర్ లు ,ట్రబుల్ మాంగర్స్ , ఇళ్లను క్షుణంగా తనిఖీలు నిర్వహించారు. ఏవైనా అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాయన్న దిశలో అనువనువు గాలించారు. అక్రమం మదం అమ్మే నివాసాలను
అనుమాన స్పద ఇళ్లల్లో తనిఖీలు నిర్వహించారు. ఎటువంటి రికార్డులు లేని ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. రోడ్ సేఫ్టీ బాల్య వివాహాలు సైబర్ క్రైమ్ పై అవగాహన కల్పించారు.
గొడవలు, అల్లర్లు జోలికి వెళ్లొద్దని , జీవితాలు నాశనం చేసుకోవద్దని సి ఐ రాఘవన్ సూచించారు.

## 24వ తేదీన కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ

పుట్టపర్తి, మార్చి 23 (అనంత ప్రభ)
24వ తేదీన సోమవారం పుట్టపర్తి కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని పి జి ఆర్ ఎస్ సమావేశ మందిరంలో ఉదయం 9 .30గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలని సూచించారు. ఈ అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు







# సమ్మర్‌లో ఈ కోల్డ్ కాఫీలతో బరువు తగ్గడం ఖాయం..



కాఫీ.. ఉదయాన్నే ఇది గొంతులో పడనిదే చాలా మందికి చాలా పనులు అవ్వవు. అంతలా దీనికి అడిక్ట్ అయిపోతారు. ఓ రకంగా ఇది స్ట్రెస్ బస్టర్ చాలా మందికి. దీనిని తాగడం వల్ల చాలా లాభాలు ఉన్నాయి. అయితే, ఏదైనా ఎప్పుడు, ఎలా, ఎంత తీసుకోవాలో అలానే చేయాలి. లేకపోతే రిజల్ట్స్ తేడా కొడతాయి. ఇప్పుడు ఈ సమ్మర్‌లో నార్మల్ కాఫీ కాకుండా, వెయిట్ తగ్గించే వెయిట్ లాస్ గురించి తెలుసుకుందాం.

కోల్డ్ కాఫీ..

ఈ కాఫీని కొద్ది మంది ఇష్టపడతారు. అయితే, సమ్మర్‌లో వేడిని తగ్గించి రిఫ్రెష్‌గా ఫీల్ అయ్యేందుకు కాఫీ లవర్స్ నార్మల్ కాఫీ బదులు దీనికి షిఫ్ట్ అవుతారు. దీనిని తాగడం వల్ల ఓ మైనస్ పాయింట్ ఏంటంటే.. ఇది క్యాలరీలను అమాంతం పెంచుతుంది. అయితే, అలా కాకుండా ఈ రుచిని ఆస్వాదిస్తూనే.. బరువు తగ్గాలంటే కొన్ని స్పెషల్ కాఫీల గురించి మీరు తెలుసుకోవాల్సిందే.

కోల్డ్ బ్రూయింగ్..

ఈ కాఫీ గింజలను గది ఉష్ణోగ్రత కంటే తక్కువగా ఉన్న నీటిలో 20 గంటల కంటే ఎక్కువసేపు ఉంచి తయారు చేస్తారు. దీనిని ఇంట్లోనే ఈజీగా ఎలా చేయాలంటే మీరు చేయాల్సిదిల్లా 1:12 నిష్పత్తితో రాత్రి నీటిలో కాఫీ గింజలను ఉంచి వాటిని మిక్సీ పట్టండి. దీనిని మీరు ఓ కేజి వరకూ చేసుకుని ఫ్రిజ్‌లో కూడా పెట్టుకోవచ్చు. దీనిని తీసుకుని కాఫీలా చేసుకుని పాలు లేకుండా. తీపి కోసం షుగర్, బెల్లం పొడి, తేనె వేసుకోవచ్చు. అయితే లేకుండా తాగితే బెటర్. ఒక వేళ తాగలేమనుకుంటే కాస్తా తక్కువ పరిమాణంలో షుగర్ ఆల్టర్నేటివ్స్ వేసి కొద్దిగా నిమ్మరసం వేసుకుని తాగండి. దీని వల్ల బరువు తగ్గుతారు.



దాల్చిన చెక్క కాఫీ..

దాల్చిన చెక్కలో ఎన్నో గుణాలు ఉన్నాయి. అవి బరువుని ఈజీగా తగ్గిస్తాయి. కప్పు బ్లాక్ కాఫీకి ఎస్ప్రెస్సో షాట్, చిటికెడు దాల్చిన చెక్క పొడి కలపండి. దీని వల్ల ఫ్యాట్‌ని కరిగించే కాఫీని తయారు చేసుకోవచ్చు. దీని వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దాల్చిన చెక్కలోని యాంటీ ఆక్సిడెట్స్ కెఫిన్‌తో కలిసి బరువు తగ్గించడాన్ని స్పీడ్‌గా చేస్తుంది.



# వేసవిలో రాగి జావ తాగితే ఎనర్జీతో పాటు ఆరోగ్యం కూడా



వేసవికాలంలో త్వరగా నీరసించిపోతారు. ఎండలో కాసేపు అలా వెళ్లివచ్చారంటే ఎనర్జీ అంతా కోల్పోయి నీరసంగా మారిపోతారు. అలాగే ఎండాకాలంలో ఏమీ తినాలనిపించదు. ఎక్కువగా దాహం వేస్తూ ఉంటుంది. అలా అని ఏదీ తినకుండా ఉంటే త్వరగా నీరసించిపోతాం. ఎండాకాలంలో డీహైడ్రేషన్ కు గురికావడం, వడదెబ్బ బారిన పడటం ఎక్కువగా జరుగుతుంది. వేసవికాలంలో ఉదయం తీసుకునే ఆహారం రోజంతా హుషారుగా పని చేయడానికి కావాల్సిన శక్తిని అందించేలా ఉండాలి. అందుకే వేసవి కాలంలో రాగి జావ తాగాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తుంటారు.దీని వల్ల తక్షణ శక్తి రావడంతో పాటు, రోగనిరోధక శక్తి మెరుగుపడటం, శరీరానికి కావాల్సిన పోషకాలను అందిస్తుంది.

కాల్షియం సమృద్ధిగా ఉంటుంది: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ స్టడీస్ ప్రకారం, ఇతర మిల్లెట్లు ధాన్యాలతో పోలిస్తే రాగుల్లో కాల్షియం ఎక్కువగా ఉంటుంది. పాలు కాకుండా కాల్షియం ఎక్కువగా ఉండేది రాగుల్లోనే. డయాబెటిస్ నియంత్రణలో సహాయపడుతుంది: గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉండటం వల్ల ఆకలి తక్కువగా వేస్తుంది. జీర్ణక్రియ వేగాన్ని మెయింటైన్ చేస్తుంది. రక్తంలో చక్కెర పరిధిని నియంత్రణలో ఉంచుంతుంది. రక్తహీనతతో పోరు: రాగుల్లో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. రక్తహీనత ఉన్న వారు, తక్కువ హిమోగ్లోబిన్ స్థాయిలు ఉన్న వారికి రాగి జావ ఒక వరం లాంటిది. ఇందులోని ఐరన్ రక్తహీనతను తగ్గిస్తుంది.

బరువు తగ్గడంలో సహాయం: రాగుల్లో అధిక మొత్తంలో ఉండే డైటరీ ఫైబర్ పొట్టను ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని వల్ల ఆకలి తగ్గుతుంది. ఇలా బరువు తగ్గడానికి దారితీస్తుంది. చర్మం సంరక్షణ: రాగుల్లో ఉండే మెథియోనిన్, లైసిన్ వంటి కీలక అమైనో ఆమ్లాలు చర్మ కణజాలాన్ని కాపాడతాయి. చర్మం ముడతలు పడకుండా చూస్తాయి. శరీరాన్ని రిలాక్స్ చేస్తుంది: ఆందోళన, డిప్రెషన్, నిద్రలేమితో బాధపడుతున్న వారు క్రమం తప్పకుండా రాగులు తీసుకుంటే మంచి ఫలితం ఉంటుందని మెడ్ ఇండియా 2000లో నిర్వహించిన అధ్యయనం పేర్కొంది. గ్లూటెన్ ఉండదు: గోధుమలతో పోలిస్తే రాగులు చాలా సులభంగా జీర్ణమవుతాయి. ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది శరీరంలో మరింత ఆల్కలీన్ మీడియంను సృష్టిస్తుంది.

రాగి జావ తయారీ విధానం: లి రాగి పిండిని ముందుగా కొన్ని నీళ్లలో వేసి ఉండలు లేకుండా కలుపుకోవాలి. లి మరో గిన్నె తీసుకుని అందులో నీళ్లు పోసి స్టవ్ పై పెట్టుకోవాలి. లి నీళ్లు మరిగేటప్పుడు ముందుగా నీటిలో ఉండలు లేకుండా కలిపి పెట్టుకున్న రాగి పిండిని ఈ నీటిలో వేసుకోవాలి. లి తగినంత ఉప్పు, తగినంత మజ్జిగ వేసుకోవాలి. లి ఆ మిశ్రమం దగ్గరికి వచ్చేంత వరకు కలుపుతూ ఉండాలి. లి తర్వాత స్టవ్ పై నుండి దించి చల్లార్చుకోవాలి. లి కొత్తిమీర, పుదీనా వేసుకుంటే రాగి జావ సిద్ధమైనట్లే. లి కొద్దిగా కారంగా కావాలనుకుంటే కారం వేసుకుని రాగి జావను తాగొచ్చు.

# వడదెబ్బ తగిలిన వెంటనే చేయాల్సిన ప్రథమ చికిత్స ఇదే


అధిక వేడిని శరీరం తట్టుకోలేక వడదెబ్బ బారిన పడుతుంది. శరీరంలో ఎలక్ట్రోలైట్స్ తగ్గి, డీహైడ్రేషన్ బారిన పడడం వల్ల వడదెబ్బ కలుగుతుంది. బయట ఉష్ణోగ్రతలు పెరుగుతున్నప్పుడు శరీరం తనలోని వేడిని నియంత్రించుకోలేక విఫలమవుతుంది. అలాంటి సమయంలోనే వడదెబ్బలాంటి ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడతాయి. వెంటనే ప్రథమ చికిత్స చేస్తే వారిని ప్రాణాపాయ పరిస్థితి నుంచి కాపాడుకోవచ్చు.

వడదెబ్బ లక్షణాలు

వడదెబ్బ తగిలిన వెంటనే శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. ఒక్కోసారి 104ళీ ఫారెన్ హీట్ దాటుతుంది. అపస్మారక స్థితిలోకి చేరుకుంటారు. గుండె వేగంగా కొట్టుకోవడం, శ్వాస వేగంగా లేదా తక్కువగా తీసుకోవడ, రక్తపోటు పెరగడం లేదా తగ్గడం, చెమట పట్టకపోవడం, వికారం, వాంతులు కావడం, స్పృహ కోల్పోవడం వంటివన్నీ జరుగుతాయి. వడదెబ్బ తగిలిన వెంటనే ప్రాథమిక చికిత్సను అందిస్తే వారిని కాపాడుకోవచ్చు.

ప్రథమ చికిత్స ఇలా...

వడదెబ్బ తగిలిన రోగిని చల్లని నీటిలో ముంచిన వస్త్రంతో తుడవాలి. అలా శరీరం అంతా తుడుస్తూ ఉండడం వల్ల శరీర ఉష్ణోగ్రత తగ్గుతూ ఉంటుంది. శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీలు వచ్చే వరకు అలా చల్లని నీటితో వస్త్రంతో తుడుస్తూ ఉండాలి. చల్లని పానీయాలను అందించాలి. ఎటువంటి మందులు ఇవ్వకూడదు. గాలి తగిలేచోట ఉంచాలి. ఉప్పు కలిపిన మజ్జిగ లేదా గ్లూకోజ్ వాటర్ లో కాస్త ఉప్పు కలిపి తాగించడం మంచిది. ఓఆర్ఎస్ అందుబాటులో ఉంటే దాన్ని తాగిస్తే ఎంతో మేలు. ఈ పనులు చేస్తూనే మరోపక్క ఆసుపత్రికి తీసుకెళ్లే ఏర్పాట్లు కూడా చేయాలి. ఎందుకంటే కొంతమందిలో వడదెబ్బ తీవ్రంగా కొడితే ప్రాణానికే ప్రమాదం కావచ్చు.



ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?

ఎండలు పెరిగిపోతున్న ఈ కాలంలో వడదెబ్బ కొట్టకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడం మంచిది. బయట ఉష్ణోగ్రత అధికంగా ఉన్న సమయంలో ఎక్కువసేపు ఎండకు గురవ్వకపోవడమే మంచిది. బయటికి వెళ్లే ముందు చల్లని పానీ-యాలు తాగి వెళ్లాలి. కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. మద్యాన్ని పూర్తిగా మానేయాలి. లేత రంగులో ఉండే వస్త్రాలు ధరించాలి. అవి వదులుగా ఉండేలా చూసుకోవాలి. ఎండలో బయటికి వెళ్లినప్పుడు వాటర్ బాటిల్ దగ్గర ఉంచుకోవడం అన్ని విధాలా మంచిది.

ఎండలు పెరుగుతున్నప్పటినుంచి రోజూ మజ్జిగ తాగడం అలవాటు చేసుకోవాలి. వడదెబ్బను తట్టుకునే శక్తిని పానీయాలు అందిస్తాయి. చల్లని పానీయాలు, మజ్జిగ తాగడం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్స్ పడిపోకుండా ఉంటాయి. వేసవిలో ఆహారపు అలవాట్లను కూడా మార్చుకోవడం మంచిది. దాహాన్ని పెంచేసే మాంసాహారాన్ని, మసాలా నిండిన ఫుడ్‌కు, స్పైసీ ఫుడ్‌కు దూరంగా ఉండటం మంచిది.

# డస్ట్ అలర్జీ ఉందా.. ఇంటిని ఇలా క్లీన్ చేయండి..

అలర్జీ.. చాలా సమస్యలకి ఈ చిన్న సమస్య కారణం. దీని వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురవుతాయి. ఇంట్లోని చిన్న దుమ్ము వల్ల ఈ సమస్య ఎక్కువగా వస్తుంది. అలాంటప్పుడు ప్రతి మూలని చక్కగా క్లీన్ చేయడం అనేది చాలా ముఖ్యం. కానీ, మనం అలా చేయలేం. ఎలా క్లీన్ చేయాలో తెలియదు. అలాంటివారికి ఓ అవగాహన కోసమే ఈ టిప్స్.

**ఇంట్లోని క్రిములే కారణం..**

ఆస్తమా, ఇతర బ్రీథింగ్ ప్రాబ్లమ్స్ రావడానికి ఇంట్లోని దుమ్ము కారకాలు ముఖ్య కారణం. వీటిని తొలగిస్తే చాలా వరకూ సమస్యలు దూరమవుతాయి. అందుకే ఎప్పటికప్పుడు ఇంటిని క్లీన్ చేస్తుండాలి. ఎంత క్లీన్ చేసినా, చేసే టైమ్‌లో, చేశాక కూడా కొన్ని క్రిముల వల్ల చాలా సమస్యలు వస్తాయి. అలాంటి వారు కొన్ని టిప్స్ పాటించడం మంచిది.

**మాస్క్..**

ఇల్లు క్లీన్ చేసేటప్పుడు మాస్క్ వాడాలి. ముఖ్యంగా అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు డిస్పోజబుల్, ఉతికిన మాస్క్‌లను వాడండి. ఇవి కూడా స్కిన్ ఫ్రెండ్లీగా ఉండాలి. చర్మానికి ఇబ్బంది పెట్టకుండాలి. కాటన్ మాస్క్‌లు వాడండి.

**క్లీన్ చేశాక..**

చాలా మంది మైక్రోఫైబర్ క్లాత్స్, కాటన్ టవల్స్‌తో ఇంటిని క్లీన్ చేస్తుంటారు. వీటితో క్లీన్ చేశాక చక్కగా వాటిని నీటితో ఉతకడం మంచిది. మాప్స్ హెడ్స్ క్లీన్ చేయాలి. ఎప్పటికప్పుడు మాప్ హెడ్స్ క్లీన్ చేయడం మంచిది.

**డిస్పోజబుల్ మంచివి..**

సింథటిక్ డస్టింగ్ వైప్స్ వంటి వాటికి దుమ్ము త్వరగా ఆకర్షిస్తాయి. అందుకే వీటిని వాడాక మళ్ళీ వాడకపోవడమే మంచిది. ఇవి తక్కువ ధరకే లభించడమే కాకుండా క్రిములని కూడా దూరం చేస్తాయి. కాబట్టి వీటిని వాడడం చాలా మంచిది.



**క్లీనర్స్..**

చాలా మంది క్లీనింగ్ కోసం డిటర్జెంట్స్, స్టెయిన్ రిమూవల్ ప్రోడక్ట్స్ తీసుకుంటారు. అయితే, వాటిని వాడే ముందు లేబుల్స్ చేయడం మంచిది. ఇవి కూడా సువాసన లేనివి ప్లేన్‌వి తీసుకోవడం మంచిది. వైట్ వెనిగర్, బేకింగ్ సోడాతో కూడా క్లీన్ చేయొచ్చు. వీటిలో చక్కగా నిమ్మరసం కలిపి క్లీన్ చేయండి.

**వారానికి ఓసారి దుప్పట్లు..**

చాలా మంది పడక బట్టల్ని అంతగా పట్టించుకోరు. కానీ, ఎక్కువగా అలర్జీ కారక క్రిములు వీటిపైనే ఉంటాయి. కాబట్టి, వీటిని కచ్చితంగా వారానికి ఓసారైనా క్లీన్ చేయాలి. క్లీన్ చేశాక కచ్చితంగా ఎండలో ఆరబెట్టాలి.

# కళ్లు బాగా కనిపించాలంటే.. ఇవి కచ్చితంగా తినాలి..!



మన శరీరంలోని జ్ఞానేంద్రియాల్లో అతి ముఖ్యమైనవి కళ్లు. కళ్లు సరిగ్గా పనిచేయకపోతే.. ఏ పని సరిగ్గా చేయలేం. చదవడానికి, రాయడానికి, సాధారణ పనులు చేయడానికీ కష్టంగా మారుతుంది. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులు, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, లైఫ్‌స్టైల్, మొబైల్ ఫోన్ల వాడకం కారణంగా.. దృష్టి సమస్యలతో భాదపడేవారి సంఖ్య రోజు-రోజుకూ ఎక్కువవుతోంది. దృష్టి సమస్యలతో బాధపడేవారు, కంటి చూపును రక్షించుకోవాలనుకునేవారు.. వారి డైట్ ఏ పోషకాలు చేర్చుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం

లుటిన్, జియాక్సంతిన్..

లుటిన్, జియాక్సంతిన్ మన కంటిలో ఉండే.. కెరోటినాయిడ్లు. ఇవి సూర్యరశ్మి నుంచి కంటిని రక్షిస్తాయి. ఇవి లైట్ ఫిల్టర్‌గా పనిచేస్తాయి, యూవీ కిరణాల వల్ల కంటి కణజాలాలు దెబ్బతినకుండా కాపాడతాయి. అరోగ్యకరమైన కంటి కణాలకు హాని చేసే ఫ్రీ రాడికల్స్, అన్‌స్టేబుల్ మాలిక్యూల్స్ నుంచి జియాక్సంతిన్ రక్షిస్తుంది. లుటిన్ జియాక్సంతిన్ పొందడానికి.. మీ డైట్‌లో ముదరు ఆకుపచ్చ కూరలు, గుడ్లు, పసుపు, ఆరెంజ్ రంగు పండ్లు, బ్రోకలీ, మొక్కజొన్న, బఠానీ, కాలే వంటి ఆహార పదార్థాలు తీసుకోండి.
విటమిన్ సి ని ఆస్కార్బిక్ యాసిడ్ అని కూడా అంటారు. విటమిన్ సి ఆక్సిజన్ తీసుకోవడం, కంటి లోపల ఆక్సిజన్ తక్కువ స్థాయిని నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. లెన్స్, విట్రస్‌లో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి, కంటి శుక్లాలం ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్ సి సహాయపడుతుంది. విటిమిన్ సి అధికంగా ఉండే... కివి, క్యాప్సికమ్, టమాటా, బ్రోకలీ, పాలకూర, జామ కాయ, సిట్రస్ పండ్లు, ద్రాక్ష పండ్లు మీ ఆహారంలో చేర్చుకోండి.

# అప్పుడు కొడుకు.. ఇపుడు నాన్నతో.. పూజా హెగ్డే రొమాన్స్



గత కొన్నేళ్ల క్రితం తెలుగు సినిమా దగ్గర పరిచయమైన యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్స్ లో నటి పూజా హెగ్డే కూడా ఒక ఆమె అయితే పూజా హెగ్డే పరిచయమైన మొదటి రెండు మూడు సినిమాలు తోనే మంచి ఫ్యామిలీ తెచ్చుకున్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా అక్కడ నుంచి స్టార్ హీరోయిన్గా మారడానికి కూడా ఎంతో సమయాన్ని పూజా హెగ్డే తీసుకోలేదు.

ఎలా ఒక్క తెలుగులోనే కాకుండా తమిళ్ హిందీ సినిమాల్లో కూడా పూజ హెగ్డే అద్భుతంగా రాణించింది కానీ కొన్ని నెలల తర్వాత పూజ హెగ్డే డబుల్ ఫాల్ స్టార్ట్ అవడం జరిగింది. ఇలా కెరీర్ గ్రాఫ్ పడిపోతున్న సమయంలో తనకి చాలా అవకాశాలు వచ్చినవి కూడా వెనక్కి వెళ్ళిపోయాయి పైగా ఆల్రెడీ చేసిన సినిమాలు కూడా ఒకదాని తర్వాత ఒకటి ఫ్లాప్ అవడంతో పూజ హెగ్డే పై గోల్డెన్ లోకి ట్యాగ్ నుంచి ఐరన్ లెగ్ అనే ట్యాగ్ రావడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

అయితే పూజా హెగ్డే హీరోయిన్ గా మాత్రమే పలు సినిమాలు చేస్తుండటమే కాకుండా తనకి కలిసొచ్చిన ఐటెం సాంగ్స్ కూడా తాను చేసింది. కాగా సినిమాల్లో కొన్ని ఇంట్రెస్టింగ్ పరిస్థితులే కనిపిస్తాయి. మెయిన్ గా కొందరు హీరోయిన్స్ రెండు తరాల నటులతో కూడా నటిస్తారు. మరి ఇలా తెలుగులో చాలా మంది హీరోయిన్ ఒకపక్క యంగ్ హీరోస్ అలాగే వారి తండ్రులతో కూడాస్ సినిమాల్లో రొమాన్స్ చేసినవారు లేకపోలేరు.

ఒకప్పుడు ఇవి కొంచెం ఎబ్బెట్టుగా అనిపించేవి కానీ ఇపుడు మాత్రం ఇలాంటివి ఏవి లేవు. కాగా ఇపుడు ఇలానే పూజా హెగ్డే ఒకప్పుడు కొడుకులు ఇపుడు వాళ్ళ నాన్నతో రొమాన్స్ చేసేందుకు సిద్ధం అయ్యినట్టుగా రూమర్స్ వినిపిస్తున్నాయి. కాగా ఇపుడు పూజా హెగ్డే అక్కినేని హీరోస్ లో తన ఎంట్రీ ఇవ్వడమే అక్కినేని నాగ చైతన్యతో ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే.

ఈ సినిమా తర్వాత అఖిల్ తో కూడా మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్ అనే సినిమా చేసి అందులోని ఇద్దరితో రొమాన్స్ చేసింది. ఇక ఇపుడు ఫైనల్ గా వీరి నాన్న అక్కినేని నాగార్జునతో ఆమె రొమాన్స్ చేయనున్నట్టుగా ఇపుడు రూమర్స్ వినిపిస్తున్నాయి. రీసెంట్ గానే తమిళ భారీ చిత్రం కూలీ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో ఆమె ఉన్నట్టుగా స్పెషల్ అనౌన్సమెంట్ ని అందించారు.

అయితే ఇందులో ఈమె రజినీతో రొమాన్స్ చేస్తారు అని అనుకున్నారు కానీ ఇది రజినీకాంత్ తో కాదు కింగ్ నాగార్జున సరసన ఆమె కనిపిస్తుంది అని రూమర్స్ వినిపిస్తున్నాయి. ఇలా పూజా హెగ్డే అటు కొడుకులు నాగ చైతన్య, అఖిల్ తో పాటుగా ఇపుడు వాళ్ళ నాన్న నాగార్జునతో కూడా రొమాన్స్ చేయనుంది అని చెప్పాలి. కాగా లాస్ట్ టైం అయితే మెగా కుటుంబంపు హీరోస్ లో రామ్ చరణ్, అల్లు అర్జున్ తో నటించిన యంగ్ హీరోయిన్స్ కాజల్ అగర్వాల్, తమన్నాలు మెగాస్టార్ చిరంజీవి సరసన నటించారు. ఇపుడు మళ్ళీ పూజా హెగ్డే నుంచి ఈ ఫీట్ కనిపిస్తుంది.




# చిరంజీవికి అలా.. బాలయ్యకు ఇలానా? అల్లు అరవింద్‌నే అడగండి..



మెగా ఫ్యామిలీ, అల్లు కుటుంబానికి మధ్య విభేదాలు తారాస్థాయికి చేరుకొన్నాయనే విషయాల గురించి మీడియాలో ఎక్కువగా చర్చ జరుగుతున్నది. ఈ రెండు కుటుంబాలు నర్మగర్భంగా మాట్లాడే తీరు ఆ వివాదాస్పద అంశానికి బలం చేకూరేలా కనిపిస్తుంటుంది. అయితే సాధారణ ప్రజలకు ఆ కుటుంబాల మధ్య గతంలో ఉన్న సఖ్యత, బంధాలు లేవనే అపోహ మాత్రం ఏర్పడింది. అయితే ఈ విషయాలపై రెండు కుటుంబాలకు ఆప్తుడైన తండేల్ నిర్మాత బన్నీ వాసు వెల్లడించిన వివరాల్లోకి వెళితే..

ఇటీవల కాలంలో అల్లు ఫ్యామిలీకి నందమూరి బాలకృష్ణ అత్యంత చేరువైనట్టు బయట వాళ్లకే కాకుండా సినిమా వర్గాలకు అనిపిస్తుంది. అయితే ఈ క్రమంలో బాలయ్యకు పద్మభూషణ్ అవార్డు రావడంపై అన్ని వర్గాల నుంచి స్పందన వ్యక్తమైంది. అయితే సినీ పరిశ్రమ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని భారీ సమావేశాన్ని ఏర్పాటు చేసి.. ఆయనకు సన్మానం చేయాలనే ఆలోచనలో సినిమా పరిశ్రమ ఉందనే వార్త ఫిలిం నగర్‌లో చక్కర్లు కొడుతున్నది.

అయితే బన్నీ వాసును ఈ విషయంపై మెగాస్టార్ చిరంజీవికి పద్మభూషణ్ వస్తే ఎలాంటి సన్మానం చేయలేదు. మెగా హీరోలు, మెగా కుటుంబం పెద్దది అనే ఫీలింగ్ ఇండస్ట్రీలో ఉంది. ఆ సన్మాన కార్యక్రమాన్ని ఎందుకు నిర్వహించలేదని మీడియా అడిగిన ఓ ప్రశ్నకు ఆయన సరైన రీతిలో స్పందించారు.

పద్మ భూషణ్ అవార్డు అందుకొన్నందుకు చిరంజీవికి సన్మానం చేయకపోవడం.. బాలకృష్ణకు చేయాలనే ప్లాన్ చేయడం లాంటి విషయాలను అరవింద్ గారి లాంటి పెద్ద వాళ్లను అడిగితే బాగుంటుంది. అది చాలా పెద్ద విషయం. నా వయసుకు, నా స్థాయికి మాట్లాడే విషయం కాదు. అరవింద్ గారినే అడిగితే మంచింది. ఈ పరిస్థితుల్లో నేను ఏం మాట్లాడినా బాగుండదు. ఆ విషయం గురించి నేను మాట్లాడితే కరెక్ట్ కాదు అంటూ బన్నీ వాసు తప్పించుకొన్నారు.

నంద్యాల వివాదం తర్వాత నాకు, పవన్ కల్యాణ్‌కు మధ్య గ్యాప్ వచ్చిందనే విషయం సరికాదు. అందులో వాస్తవం లేదు. పవన్ కల్యాణ్ మెచ్యూరిటీ లెవెల్స్ వేరేగా ఉంటాయి. ఆయన ఇలాంటి విషయాలను మనసులో పెట్టుకోని చూడరు. ఎవరు ఏం చేస్తున్నారు? ఎవరు ఎలాంటి వారు? అనేది ఆయనకు ఫుల్లుగా క్లారిటీ ఉంది. నా విషయంలో ఆయన బన్నీతో కలిపి చూడరు.పార్టీకి ఏం చేస్తున్నాను? పార్టీ కోసం ఎలా ఉంటున్నారనేది ఆయన చూస్తారు అని బన్నీ వాసు వివరణ ఇచ్చారు.

# యువ హీరోయిన్ బంగారం స్మగ్లింగ్.. ఎయిర్‌పోర్టులో అరెస్ట్ చేసిన పోలీసులు



సినీ ఇండస్ట్రీలో యంగ్ బ్యూటీలు తమ కెరీర్ ను ఎలా చక్కదిద్దుకోవాలని ఆలోచిస్తున్న సంగతి తెలిసిందే. అసలే ఇండస్ట్రీలో హిట్ పడకపోతే హీరోయిన్ల పరిస్థితి ఎలా ఉంటుందో తెలిసిందే. దాని కోసం హీరోయిన్లు ఎంతో క్రమశిక్షణగా, ఫుల్ ఫోకస్ తో అవకాశాల కోసం ఎదురుచూస్తుంటారు. ఎంత సమయం పడినా పక్కదార్లు మాత్రం తొక్కబోరు. కానీ తాజాగా మాత్రం ఓ హీరోయిన్ ఓవైపు సినిమాల్లో నటిస్తూనే మరోవైపు అక్రమ రావాణాకు పాల్పడింది. గుర్తించిన పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకొని ఆమెపై సాక్ష్యాధారాలతో కేసు కూడా నమోదు చేశారు. ఇప్పుడామె వార్త ఫిల్మ్ ఇండస్ట్రీలో సంచనలంగా మారింది.

కన్నడ నటి రన్యా రావు తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదు. కానీ కన్నడిగులకు మాత్రం ఈ ముద్దుగుమ్మ సుపరిచతమే. కన్నడ స్టార్ కిచ్చా సుదీప్ సరసన 'మానిక్య' అనే చిత్రంలో నటించింది. ఈ మూవీ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన 'మిర్చి'కి రీమేక్ గా తెరకెక్కింది. కన్నడలోనూ సూపర్ హిట్ చిత్రంగా నిలిచింది.

అలాగే రన్యా రావుకు కూడా నటిగా మంచి గుర్తింపు దక్కింది. ఆ తర్వాత 'వాగ్', 'పటాకి' వంటి చాత్రల్లో మెరిసింది. ప్రస్తుతం కొన్నాళ్లుగా ఇండస్ట్రీకి మాత్రం దూరంగా ఉంటోంది ముద్దుగుమ్మ. దాదాపు ఎనిమిదేళ్లుగా ఎలాంటి ఆఫర్లు రావడం లేదు.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉండే రన్యా రావు తాజాగా మాత్రం పోలీసులకు పట్టుబడి షాక్ ఇచ్చింది. ఏకంగా దొంగ రవాణా చేస్తూ ఎయిర్ పోర్ట్ లో పబ్లిక్ గా పోలీసుల చేతికి చిక్కింది. తాజాగా ఆమెపై కేసు నమోదైంది. ఆ వివరాల్లోకి వెళ్తే.. కన్నడ నటి రన్యా రావును బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లో అరెస్ట్ చేశారు. 14.2 కిలోల గోల్డ్ ను దుబాయ్ నుంచి అక్రమ రవాణా చేసిందన్న ఆరోపణ మేరకు పోలీసులు అరెస్ట్ చేశారు. తాజాగా ఆమెను నిందను కన్ఫమ్ చేశారు. దాని విలువ రూ.12.56 కోట్ల పైగా ఉంటుందని పోలీసు అధికారులు చెబుతున్నారు. ఇక రన్యా రావు ఐపీఎస్ ఆఫీసర్ రామచంద్ర రావు స్టెప్ డాటర్ కావడం గమనార్హం.

దుబాయ్ ఎమిరేట్స్ నుంచి దొంగ రవాణాకు పాల్పడిన ఆమెను సోమవారం రాత్రే అదుపులోకి తీసుకున్నామని పోలీసు అధికారులు తెలుపుతున్నారు. కోర్టులో హాజరు పర్చగా.. ఆమెకు 14 రోజుల జ్యాడిషీయల్ కస్టడీకి అనుమతించిందని తెలిపారు. ఆమె తరుచూ ఇంటర్నేషనల్ ట్రిప్స్ కు వెళ్తుండట ఎయిర్ పోర్టు సర్వేలైన్స్ లో రికార్డు అవుతూనే ఉందని, పోలీసులు గమనిస్తూనే ఉన్నారని తెలిపారు. కేవలం 15 రోజుల్లోనే ఆమె నాలుగు సార్లు దుబాయ్ కి వెళ్లడంతో ఏదో చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడుతున్నదని ఆమెపై అనుమానం వ్యక్తమైందన్నారు.

ఆమె టాప్ జాకెట్ లో, దుస్తుల్లో గోల్డ్ బార్స్ ను దాచి ఉంచిందని, పోలీసులు వాటిని గుర్తించి స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఆమెపై 1962 యాక్ట్ కింద కస్టమ్స్ అధికారులు కేసు నమోదు చేశారు. 14 రోజుల జ్యాడీషియల్ కస్టడీ తర్వాత రన్యా రావుపై మరిన్ని చర్యలు తీసుకోనున్నారు. ముమ్మందు మరిన్ని విషయాలను వెల్లడించనున్నారు.

# ఛావా ఫస్ట్ రివ్యూ.. రష్మిక మందన్న పెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే?

నేషనల్ క్రష్ రష్మిక మందన్న, మోస్ట్ టాలెంటెడ్ హీరో వికీ కౌశల్ జంటగా రూపొందిన చిత్రం ఛావా. మరాఠా కింగ్ ఛత్రపతి సంభాజీ మహారాజ్ జీవితంలో జరిగిన కీలక సంఘటనల ఆధారంగా రూపొంది ఈ సినిమాకు లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14వ తేదీన ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్నది. ఈ క్రమంలో ఈ సినిమాపై ప్రముఖ క్రిటిక్ తనదైన శైలిలో రివ్యూ అందించారు. ఈ సినిమాపై సినీ విమర్శకుడు విశ్లేషణ ఏందనే వివరాల్లోకి వెళితే..

ఛావా సినిమా విషయానికి వస్తే.. శివాజీ సాంత్ రచించిన మరాఠీ నవల ఛావా ఆధారంగా తెరకెక్కింది. ఈ సినిమాను దినేష్ విజన్ నిర్మాణ సారథ్యంలో మడోక్ ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మించారు. ఈ మూవీకి ప్రముఖ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహ్మాన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రంలో ఛత్రపతి సంభాజీ మహారాజ్‌గా వికీ కౌశల్, మహరాణి యేసుభాయ్‌గా రష్మిక మందన్న, ఔరంగజేబ్‌గా అక్షయ్ కుమార్,అశుతోష్ రాణా, దివ్య దత్తా, డయాన పెంటీ తదితరులు నటిస్తున్నారు.

చారిత్రాత్మక నేపథ్యంగా రూపొందిన ఛావా సినిమాను అత్యంత భారీగా నిర్మించారు. భారీ సెట్స్, పురాతన కాలం క్యాస్టూమ్స్‌ను డిజైన్ చేశారు. అలాగే టాప్ యాక్టర్లు, టెక్నిషియన్స్ పనిచేశారు. అలాగే దేశవ్యాప్తంగా ఈ సినిమాను క్రేజీగా ప్రమోట్ చేశారు. దాంతో ఈ సినిమా బడ్జెట్ భారీగా పెరిగిపోయింది. ఈ సినిమాను సుమారుగా 130 కోట్ల రూపాయలతో నిర్మించినట్టు ట్రేడ్ వర్గాలు వెల్లడించాయి.

ఛావా చిత్రాన్ని దుబాయ్‌కు చెందిన క్రిటిక్ ఉమేర్ సంధూ సెన్సార్ ప్రీమియర్‌ను చూసి తన రివ్యూను అందించారు. రష్మిక నటించిన ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు అని షాకింగ్ కామెంట్ చేశాడు. ఈ మూవీ చాలా లౌడ్‌గా, ఇరిటేటింగ్‌గా ఉంది అని కామెంట్ చేశాడు. ఇంకా ఈ సినిమా అంతగా ఆకట్టుకొనేలా ఉండదనే విధంగా ట్వీట్లు చేస్తున్నాడు.

ఛావా సినిమాలో వికీ కౌశల్ పెర్ఫార్మెన్స్ డిజాస్టర్. రాజుల వేషంతో బాగా కనిపించడం లేదు. రష్మిక మందన్న ఈ సినిమాకు స్పెషల్ ఎట్రాక్షన్. హిస్టారికల్ స్క్రిప్టులో బూతులు కూడా ఎక్కువగానే ఉన్నాయి. చరిత్రను వక్రీకరించి సినిమాను రూపొందించారు. ఓవరాల్‌గా ఈ సినిమా యావరేజ్‌గా కూడా లేదు. వీఎఫ్ఎక్స్ వర్క్ నాసిరకంగా ఉంది అంటూ ఉమేర్ సంధూ తనదైన శైలిలో తన రివ్యూను పోస్టు చేశారు.

అయితే ఉమేర్ సంధూ ఇచ్చే రివ్యూలు అంచనాలకు దూరంగా ఉంటాయి. ఎక్కువగా కొందరిని టార్గెట్ చేసి రివ్యూ ఇస్తారనే వాదన సోషల్ మీడియాలో ఉంది. ఈ క్రమంలో ఛావాపై ఆయన ఇచ్చిన రివ్యూను జాగ్రత్తగా పరిశీలస్తున్నారు. ఈ మూవీ ఎలా ఉంటుందనేది సినిమా రిలీజ్ తర్వాతే తెలుస్తుంది. థియేట్రికల్ ఎక్స్‌పీరియెన్స్ ఉన్న సినిమా అనే ఫీలింగ్‌ను ట్రైలర్లు, ప్రమోషనల్ కాంటెంట్ ద్వారా స్పష్టమైంది.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com